బీఆర్ఎస్‌తో భరోసా

- అన్ని వర్గాలను ఆదరిస్తున్న మ్యానిఫెస్టో
- మరోమారు ఆశీర్వదించండి
- ప్రతిపక్ష పార్టీల హామీలను నమ్మకండి
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, అక్టోబర్ 22: బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి భరోసాగా నిలుస్తున్నదని, కాంగ్రెస్ వస్తే మళ్లీ ఆనాటి కన్నీటి కష్టాలు తప్పవని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని కోస్గి మున్సిపల్ పోతిరెడ్డిపల్లి, గుండ్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరో మారు ఆశీర్వదించి కొడంగల్‌ను మరింత అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. విపక్షపార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కొడంగల్‌లో కొత్తగా ఏర్పడిన కొడంగల్, కోస్గి మున్సిపాలిటీల్లో రూ. 80కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు గుర్తుచేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆసరా పెన్షన్‌ను రూ.5016, దివ్యాంగులకు రూ.6 వేలు పెంచి ఆసరా లేని వారికి సీఎం కేసీఆర్ ఆసరాగా నిలుస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుబంధు పథకాన్ని రూ.16వేలకు, గృహలక్ష్మి పథకం కింద పేద మహిళలకు ప్రతి నెల రూ.3వేలు, రూ.400లకే గ్యాస్ సిలెండర్, రైతుభీమా తరహా, ప్రతి కుంటుంబానికి రూ.5లక్షల బీమా సౌకర్యం వంటి ఎన్నో పథకా లను రూపొందించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతో పాటు హామీ ఇవ్వని, ఆలోచనలకు తట్టని ఎన్నో పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. పక్కరాష్ట్రమైన కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉందని, మీ బంధువులు ఉంటే ఏం పథకాలు అమలు అవుతున్నాయో ఒక్కసారి గుర్తిం చాలన్నారు. కర్ణాటలో కరెంటు కష్టాలు ఇప్పటి నుంచే ప్రారంభం అయ్యాయని, దాంతో ప్రజలు కాంగ్రెస్‌ను ఎందుకు ఎన్నుకున్నామని బాధ పడుతున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి తెలంగాణ ప్రజలు అటువంటి తప్పిదం చేయకుండా తెలంగాణ అభివృద్ధికి దోహదప డుతున్న బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషారాజేష్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన ప్రజలు

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే రూ.400 కే సిలిండర్

వికారాబాద్, అక్టోబర్ 22 :మండల పరిధిలోని మదన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా ఆయన సతీమణి సబిత ఇంటింటి ప్రచారం చేశారు. కట్టెల పొయ్యి మీద వంట చేస్తున్న మహిళ వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే రూ. 400లకే గ్యాస్ సిలిండర్ అందుతుందన్నారు.

ఎమ్మెల్యే తనయుడి ఇంటింటి ప్రచారం

దౌల్తాబాద్, అక్టోబర్ 22: మండలంలోని దేవర్‌ఫస్లవాద్, తిమ్మా రెడ్డిపల్లి, మాటూర్, నీటూర్, నాగసాల్, తిర్మాలపూర్, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తనయుడు హితీష్‌రెడ్డి ఆదివారం ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజూలాల్ పాండునాయక్, రాంరెడ్డి, నారాయణ, సోమ య్య, అశోక్, ఆంజనేయులు, రాజు, కృష్ణయ్య, నరహరి పాల్గొన్నారు.

కొడంగల్‌లో ఊపందుకున్న ప్రచారం

కొడంగల్, అక్టోబర్ 22: మున్సిపల్‌తో పాటు మండల పరిధిలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నిర్వహించారు. మున్సిపల్‌లోని ప్రతి వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు నాయకులు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్, వెంకట్‌రెడ్డి, దాసప్ప యాదవ్, నవాజొద్దీన్, సర్పంచ్‌లు గోవింద్, సయ్యద్ అంజద్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలి

బొంరాస్‌పేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బొంరాస్‌పేట, అక్టోబర్ 22: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్ అన్నారు. ఆదివారం బొంరాస్‌పేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారు వివరించారు. కార్యక్రమం లో కోఆప్షన్ సభ్యుడు ఖాజామైనుద్దీన్, ఉప సర్పంచ్ అంజిలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చప్ప, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలాం, పార్టీ నాయకులు అబ్దుల్ వాహబ్, రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మెట్లకుంట గ్రామంలో సర్పంచ్ నారాయణ, పార్టీ నాయకులు రమణారెడ్డి, రవిగౌడ్, సలీం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధారూరులో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

ధారూరు, అక్టోబర్ 22: మండల పరిధిలోని అంతారం, మోమిన్‌కలాన్, మోమిన్ ఖుర్దు, రాజాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజు గుప్తా వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, అంజయ్య, బాలునాయక్, మాణిక్యం, చంద్ర మౌళి, వెంకట్ రెడ్డి, చంద్రయ్య, యాదయ్య, వెంకటయ్య, దేవేందర్, శ్రీనివాస్, రాములు, మునీరోద్దిన్, రహిమతుల్లా ఖాన్, రాఘవేందర్ రెడ్డి, హఫిజ్, వెంకట్ రెడ్డి, నర్సింహారెడ్డి, లక్ష్మయ్య, నారాయణ, వెంకటయ్య, గోపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతను దర్శించుకున్న మంత్రి ..

బొంరాస్‌పేట, అక్టోబర్ 22 : హైదరాబాద్ బండ్లగూడ జాగీర్ కాళికా నగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన దసరా నవరాత్రి వేడుకల్లో గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, బొంరాస్‌పేట జడ్పీటీసీ చౌహాన్ అరుణాదేశు పాల్గొన్నారు. దుర్గామాతను దర్శించుకుని పూజలు చేశారు. నిర్వాహకులు మంత్రి, జడ్పీటీసీని సన్మానించారు.

గరుడ వాహనంపై అనంతపద్మనాభస్వామి

వికారాబాద్, అక్టోబర్ 22 : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఆలంపల్లిలో అనంతపద్మనాభస్వామిని ఆదివారం గరుడ వాహనంపై ఊరేగించారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్ స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్,కౌన్సిలర్ కిరణ్‌పటేల్, సురేశ్‌గౌడ్, నాయకులు కేదర్‌నాథ్, సుజిత్, గ్రామ పెద్దలు బస్వలింగం, పటేల్, విఠలయ్యగుప్తా, శ్యామ్‌రెడ్డి, శరత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పణ..

వికారాబాద్, అక్టోబర్ 22 : దసరా నవరాత్రులను పురస్కరించుకొని పట్టణంలోని వేంకటేశ్వరస్వామి, అనంతపద్మనాభస్వామి ఆలయాల్లో బ్రహ్మోత్సాలు ఘనంగా జరుగుతున్నాయి. వికారాబాద్ మున్సి పల్ చైర్‌పర్సన్ మజు లా రమేశ్ ఆదివారం వేంకటేశ్వరస్వామికి, అనంతపద్మనాభస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతపద్మనాభస్వామి గరుడ వాహనసేవ ఊరేగింపులో పాల్గొన్నారు.

వైభవంగా అఖండ జ్యోతి ఉత్సవం..

కొడంగల్, అక్టోబర్ 22: దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని చౌడేశ్వరీ అమ్మవారికి శనివారం సాయంత్రం గాడిభావి శివాలయం ప్రాంతంలోని బావి వద్ద నుంచి గంగా జలాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా పంచామృతాలు, గంగాజలం, పరిమళ ద్రవ్యాలతో అభిశేకించారు. అంనతంరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి తొగులవీర క్షతీయ సేవా సమితి ఆధ్వర్యంలో అఖండజ్యోతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి పట్టణంలోని మహాలక్ష్మివేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపం వరకు అఖండజ్యోతి ఉత్సవం కన్నుల పండుగలా కొనసాగింది. కార్యక్రమంలో తొగుల వీరక్షతీయ సంఘం పట్టణ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, గుర్రం శంకర్, హకీం బాల్‌రాజ్, చిన్నరాములు, రఘు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.